

దొండపాటి వెంకటరెడ్డి మృతికి నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే అన్నా

2లో

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
మే : 30 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 123

# గిద్దలూరు నగర పంచాయతీకి గ్రేడ్ 2 హెూదా గర్వించదగిన విషయం



## – ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి

అగ్ని న్యూస్,గిద్దలూరు(మే 29): గిద్దలూరు నగర పంచాయతీకి గ్రేడ్ 2 హెూదా ప్రజలకు ఇది గర్వించదగిన సమయం అని, సంవత్సరాలుగా ప్రజలు కోరుకుంటూ, నేను ఎన్నో మార్లు వేదికలపై నిలబడి హామీ ఇచ్చిన రెండవ స్థాయి మున్సిపాలిటీ (గ్రేడ్-2 మున్సిపాలిటీ) హెూదా ఇప్పుడు సాకారమైందని, రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఈ ఉత్తర్వులను జారీ చేసిందని గత రెండేళ్లుగా గిద్దలూరు పంచాయతీ ఆదాయ, వ్యయ వివరాలను సమీక్షించిన అనంతరం,మున్సిపల్ పరిపాలన శాఖ ఈనిర్ణయం తీసుకుందని, ఇది మన అభివృద్ధికి గ్రీన్ సిగ్నల్ అని శాసన సభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేసారు.ఈహెూదాతో వచ్చే ప్రయోజనాలు చాలా ఉన్నాయని, అందులో అభివృద్ధి నిధుల పెంపు,మెరుగైన మౌలిక వసతులు (రోడ్లు, డ్రైనేజ్, స్ట్రీట్ లైట్స్),

2లో

# పొదిలి పట్టణాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలనే ఉదేశ్యం




## పొదిలి కమిషనర్ నారాయణ

అగ్నిన్యూస్,పొదిలి (మే 29): పొదిలి పట్టణ ప్రజలకు సౌకర్యవంతమైన వాతావరణం,మౌలిక వసతులు కల్పించాలనే ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సంకల్పానికి అనుగుణంగా పొదిలి పట్టణాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలనే ఉదేశ్యంతో గురువారం పొదిలి కమిషనర్ నారాయణ పట్టణంలోని చిన్న బస్ స్టాండ్, ఒంగోలు మెయిన్ రోడ్డు ఇరుప్రక్కల రోడ్డు కాలువ ను ఆక్రమించి నిర్మించిన అక్రమ కట్టడాలను తొలగించడం జరిగింది. మెయిన్ రోడ్డు ప్రక్కన ఉన్న డ్రైన్ లోని పూడికను కొన్ని ఏళ్ల క్రితం తీసి ఉన్నందున వర్షం నీరు, ఇళ్ల నుండి వచ్చే వేస్ట్ వాటర్ సరిగా బెయిల్ ఔట్ కానందున దుర్గంధం రావటం జరుగుచున్నది.మేజర్ డ్రైన్ లోని పూడికను తొలగించాలంటే డ్రైన్ మీద వేసిన పెద్ద పెద్ద నాప రాళ్ళు షాప్ యజమానులు వేసినందున మున్సిపల్ సిబ్బంది తొలగించ లేకపోతున్నారని భావించి జే సి బి సహాయం తో బండరాళ్లు తొలగించడం జరిగింది. చిన్న బస్ స్టాండు సర్కిల్ ను

2లో

# ఇదేమి పద్ధతి ముఖ్యమంత్రి గారు...!

## – మహానాడు పేరిట కోట్లాది రూపాయల ప్రభుత్వ ధనం దుర్వినియోగం



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (మే 29): మహానాడు గురించి మహానాడులో మీరు పెడుతున్న వంటల గురించి రాష్ట్ర ప్రజలు ఏ ఒక్కరు ప్రశ్నించడం లేదనీ, వారు అడుగుతుంది కేవలం ఇచ్చిన హామీలు ఎక్కడ అంటూ ప్రశ్నిస్తున్నారని ఎర్రగొండపాలెం శాసనసభ్యులు, రాష్ట్ర వైఎస్ఆర్సిపి అధికార ప్రతినిధి తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. ఈ మేరకు ఆయన గురువారం మీడియా తో మాట్లాడుతూ దించిన తల ఎత్తకుండా ఇతరులు రాసిన వాటిని మాత్రమే వల్లే వేస్తున్నారని విమర్శించారు. రాజకీయం అనేది రాజకీయ నాయకుల లక్షణం ఇచ్చిన హామీలను అమలు చేయడమే ముఖ్య లక్షణం అని అన్నారు.ఎన్నికల సమయంలో అడ్డగోలుగా హామీలు ఇచ్చారని ఇచ్చిన హామీలను అమలు చేస్తారో లేదో రాష్ట్రప్రజలు ప్రశ్నిస్తూనే మరోవైపు ఎదురు చూస్తున్నారని ఆయన అన్నారు. కానీ మహానాడు పేరిట కోట్లాది రూపాయల ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేయడంతో పాటు ఏ ఒక్క హామీని అమలు చేయకుండా దివంగత ముఖ్యమంత్రి మహా నాయకుడు ఎన్టీఆర్ పేరు వల్లే వేస్తూ రాష్ట్ర ప్రజలను మోసం చేయడం నిజంగా దారుణం అన్నారు. మాజీ ముఖ్యమంత్రి మరణం ఎలాంటిదో ఏ విధంగా అధికారం చేపట్టారు ఎవరి ద్వారా అధికారం స్వీకరించారు. ఎన్ని అడ్డగోలు హామీలు ఇచ్చారు. రాష్ట్ర ప్రజల మొత్తానికి తెలిసిన విషయమే అన్నారు.రాష్ట్ర ప్రజలు సైతం ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుకుంటున్నారని కానీ వాటి విషయాన్నీ పక్కనపెట్టి మా తల్లిదండ్రులు వేటిని నమ్ముకునే వారు వాటిని మేము మూతులకు పూసుకుని బాధ్యతలు చేపడుతున్నా మంటూ ప్రజలను మోసం చేయడం సమంజసం కాదని ఆయన తెలిపారు. ఎన్నికల సమయంలో అడ్డగోలుగా హామీలు ఇచ్చిన ప్రస్తుత ప్రభుత్వము ఏ ఒక్క హామీ నైనా సక్రమంగా అమలు చేసిందా అంటూ ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో ఉన్న పెన్షన్లను అడ్డగోలుగా తొలగించిన ఘనత ప్రస్తుత ప్రభుత్వానికి మాత్రమే దక్కిందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ పనితీరు ఎలా ఉందంటే చివరకు ఆ పార్టీకి చెందిన శాసనసభ్యులు తమ పార్టీకి భవిష్యత్తులో గ్డు కాలం తప్పదు అంటూ హెచ్చరికలు జారీ చేస్తున్నారంటే ప్రభుత్వం పని తీరు ఎలా ఉందో అర్థం చేసుకోవాలన్నారు. మహానాడు,మినీ మహానాడు లు ఏర్పాటు చేయడం కాదని సక్రమంగా రాష్ట్ర ప్రజలకు న్యాయం చేకూర్చడమే లక్ష్యంగా నాయకులు అనేవారు చర్యలు చేపట్టాలని ఇటువంటి పద్ధతి నాడు ఎన్టీఆర్,గతంలో దివంగత వైయస్సార్, ప్రస్తుతం జగనన్నకు మాత్రమే సాధ్యమన్నారు. రాష్ట్ర ప్రజలు సైతం ఎదురు చూస్తున్నారని కేవలం సంవత్సర కాలంలోనే అధికార పార్టీపై అసమ్మతి స్వంత పార్టీ సభ్యులే తెలియజేస్తున్నారంటే కూటమి ప్రభుత్వ పనితీరు ఎలా ఉందో అర్థం చేసుకోవాలన్నారు. ఇంత జరిగిన అధినాయకత్వం మాత్రం ప్రజలను మభ్య పెట్టడానికి శాయశక్తుల కృషి చేస్తున్నారని కానీ నమ్మే పరిస్థితులలో రాష్ట్ర ప్రజలు మాత్రం లేరన్నారు. ఈ ప్రభుత్వ పనితీరు ఎలా ఉందంటే కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుండి ఉపాధి హామీ నిర్వీర్యం, రెవెన్యూ వ్యవస్థ అస్తవ్యస్తం, పోలీసులను బెదిరింపులకు గురిచేస్తూ వారిని సైతం పావులుగా మారుస్తున్నారని ఆయన అన్నారు. ఈ ప్రభుత్వానికి కావలసింది కక్ష పూరిత రాజకీయాలు మాత్రమే అని ఆ దిశగానే అడుగులు వేస్తూ తమ ప్రభుత్వ పనితీరును

2లో

RK అగ్ని న్యూస్ The Power Of Truth

30 శుక్రవారం , మే 2025

## దొండపాటి వెంకటరెడ్డి మృతికి నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే అన్నా

మొదటి పేజి తరువాయి ...

అగ్నిన్యూస్,తర్లుపాడు(మే29): మండలంలోని మిర్జాపేట పంచాయతీ పరిధిలోని కారుమానుపల్లె గ్రామం నందు దొండపాటి వెంకటరెడ్డి అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. విషయం తెలుసుకున్న గిద్దలూరు మాజీ శాసనసభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్సీపీ సమన్వయకర్త అన్నా రాంబాబు,వెంకటరెడ్డి పార్థీవ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అన్నా రాంబాబు వెంట మండల నాయకులు మురారి, రామిరెడ్డి తదితరులు ఉన్నారు.

## గిద్దలూరు నగర పంచాయతీకి గ్రేడ్ 2 హెూదా గర్వించదగిన విషయం

మొదటి పేజి తరువాయి ...

మున్సిపల్ సిబ్బంది నియామకం, పారిశుద్ధ్య నిర్వహణలో మెరుగుదల,గృహ నిర్మాణ పథకాలకు ప్రాధాన్యం,పట్టణ ప్రణాళికలో సమగ్రత వుంటాయని, ఇది కేవలం ఒక హెూదా మార్పు కాదని, ఇది మన పట్టణం అభివృద్ధి దిశగా వేసిన మైలురాయి అని, గిద్దలూరు ను ఆధునిక పట్టణంగా తీర్చిదిద్దేందుకు ఇది ఒక శుభారంభం అని కొనియాడారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, మున్సిపల్ పరిపాలన శాఖ మంత్రి నారాయణ కి, అధికారులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతూ, మీరు నమ్మిన నాయకుడిగా, గిద్దలూరు నియోజక వర్గ ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునే లా మరింత కృషి చేస్తాను అని తెలియజేశారు.

## పొదిలి పట్టణాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలనే ఉద్దేశ్యం

మొదటి పేజి తరువాయి ...

ఆక్రమించి నిర్మించిన అక్రమ కట్టడాలను షాప్ యజమానులుస్వచ్ఛందంగా ముందుకు వచ్చి తొలగించమని కోరినందున జే సి బి సహాయం తో అక్రమ కట్టడాలను తొలగించడం జరిగింది.ఎంతో రద్దీగా ఉండే అమ్మ వారి శాల రోడ్డు ను ఆక్రమించి అక్రమంగా ఏర్పాటు చేసిన బంక్ ను తొలగించడం జరిగినది.సదరు బంక్ ను దాదాపు 15 సంవత్సరముల క్రితం ఒంగోలు నివాసి ఇక్కడ పొదిలి లో ఏర్పాటు చేసుకొని 3000 అద్దె వసూలు చేస్తున్నారు. ఇలాంటివి మన పట్టణం లో కోకొల్లలు. అలాగే తహసిల్దార్ కార్యాలయం వెళ్ళే రోడ్డులో ఉన్న సాయి బాలాజీ మెడికల్ స్టోర్ యజమాని తన మెడికల్ స్టోర్ లో మిగిలిన వ్యర్థాలు, హానికర మెడికల్ వ్యర్థాలను రోడ్డుపై వేసినందున సాయి బాలాజీ మెడికల్ స్టోర్ వారికి మొదటి తప్పు క్రింద స్పాట్ లోనే 500 జరిమాన విధించడం జరిగినది.కాబట్టి ఇప్పటినుండి దుకాణం, ఇంటి యజమానులు వారి దుకాణం లో లేదా ఇంటిలో మిగిలిన వ్యర్థాలను తడి చెత్త, పొడి చెత్త కొరకు పురపాలక సంఘం వారు ఇచ్చిన డబ్బాలలో వేసి పురపాలక సంఘం వారి ఆటో లేదా ట్రాక్టర్ వారికి ఇవ్వాలని తెలిపారు.అలా చేయని పక్షంలో వారిపై భారీ జరిమానా విధించడమే కాకుండా క్రిమినల్ కేసులు నమోదు చేయబడునని హెచ్చరించారు.... ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ మారుతీ రావు, నగర పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇదేమి పద్ధతి ముఖ్యమంత్రి గారు...!

మొదటి పేజి తరువాయి ...

తమ పార్టీకి చెందిన శాసనసభ్యులు సైతం విమర్శించుకునే స్థాయికి దిగజారింది అంటూ ఆయన అన్నారు. ఇప్పటికైనా కూటమీ ప్రభుత్వం ఇచ్చిన హామీలను సక్రమంగా అమలు చేయాలని వందల కొలది హామీలు ఇస్తామంటూ అధికారం చేపట్టారని కనీసం సూపర్ సిక్స్ అయినా సక్రమంగా అమలు చేయాలంటూ ఆయన కోరారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

## విశ్వకర్మ లబ్ధిదారులకు పనిముట్లు పంపిణీ



అగ్ని న్యూస్,మార్కాపురం (మే 29): పట్టణం లోని హెడ్ పోస్ట్ ఆఫీస్ నందు కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో బీసీల అభివృద్ధి కోసం ప్రవేశపెట్టిన విశ్వకర్మ పథకం కింద ట్రైనింగ్ పూర్తి చేసిన లబ్ధిదారులకు పోస్ట్ ఆఫీస్ ద్వారా వచ్చిన డ్రిల్లింగ్ మిషన్లు, కోత మిషన్లు,కటింగ్ మిషన్లు, పనిముట్లను హెడ్ పోస్ట్ మాస్టర్ ఇందిరా, ఇండియన్ పోస్ట్ పేమెంట్స్ బ్యాంకు మేనేజర్ సాయిరాం ఆధ్వర్యంలో లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కాపురం అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి పివి కృష్ణారావు, జాతీయ కౌన్సిల్ మెంబర్ శాసనాల సరోజిని, అసెంబ్లీ కో కన్వీనర్ దేవిశెట్టి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదం... మహిళలకు, చిన్నారులకు స్వల్ప గాయాలు





అగ్నిన్యూస్,ఒంగోలు(మే29): ఒంగోలు నుంచి సంతనూతల పాడు వెళ్లే మార్గంలో ఎస్.ఎస్.ఎన్ ఇంజనీరింగ్ కాలేజ్ వద్ద ఆగి ఉన్న ఆటోని మరో ఆటో వేగంగా వచ్చి ఢీకొట్టడంతో ఆటోలు రెండు రోడ్డుపై తిరగబడడం జరిగింది.దీంతో ఆటోలో ఉన్న ఇద్దరు చిన్నారులకు, మహిళలకు స్వల్ప గాయాలయ్యాయి. పైగా వారు ఆటోలో ఇరుక్కుని పోవటంతో స్థానికుల సహాయంతో తిరగబడ్డ ఆటోని పైకిలేపి ఆటోలో ఉన్న ప్రయాణికులను బయటికి తీయడంతో ప్రమాదం తప్పింది.

పంతులు
మెస్
ఆర్టిసి బస్టాండ్ దగ్గర, మార్కాపురం

## రోడ్లపై చెత్తని వేస్తే కఠిన చర్యలు తప్పవు



సర్పంచ్ రామవత్ అరుణబాయి

అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(మే 29): తమ గృహాలలోని చెత్తను రోడ్లపై వేస్తే కఠిన చర్యలు తప్పవంటూ సర్పంచి రామవత్ అరుణబాయి హెచ్చరించారు . గురువారం ఆమె మాట్లాడుతూ నిత్యం పంచాయతీ కార్మికులు పంచాయతీలలో పర్యటనలు చేస్తున్నారని కానీ కొందరు ప్రధాన రహదారులు తమ గృహాలలోని చెత్తను రోడ్లపై వేస్తున్నారని దీనివలన ట్రాఫిక్ కు అంతరాయం కలుగుతుందంటూ ఆమె అన్నారు. తమ గృహాలలోని చెత్తను పంచాయతీ కార్మికులు వచ్చిన సమయంలో మాత్రమే అందజేయాలంటూ ఆమె సూచించారు. మరో మారు అలా కాక ఇలా రోడ్లపై డివైడర్లపై చెత్తను వేస్తే అటువంటి గృహ యాజమాన్యంపై 1000 రూపాయలు జరిమానా విధిస్తానంటూ ఆమె హెచ్చరించారు.

## గ్రేడ్-2 మున్సిపాలిటీగా గిద్దలూరు స్థాయి పెంపు




అగ్నిన్యూస్,గిద్దలూరు(మే29): గిద్దలూరును గ్రేడ్–2 మున్సిపాలిటీగా స్థాయి పెంచుతూ ఉత్తర్వులు వెలువడ్డాయి.గ్రేడ్–1 మున్సిపాలిటీలుగా నరసరావుపేట, ఎమ్మిగనూరు మున్సిపాలిటీలు – తక్షణం మార్పులు అమల్లోకి వస్తాయంటూ పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి సురేశ్ కుమార్ ఉత్తర్వులు జారీ చేసారు.




## రేషన్ దుకాణాలను తనిఖీ చేసిన సివిల్ సప్లై డిప్యూటీ తహసిల్దార్



అగ్నిన్యూస్,గిద్దలూరు(మే29): గిద్దలూరులో రేషన్ దుకాణాలను గురువారం సివిల్ సప్లై డిప్యూటీ తహసిల్దార్ రామ్ నారాయణరెడ్డి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులు మేరకు జూన్ 1వ తేదీ నుండి రేషన్ సరుకులను స్థానిక రేషన్ షాపుల వద్ద పంపిణీ చేయాలని ఉత్తర్వులను జారీ చేయడం జరిగింది. ప్రభుత్వ ఉత్తర్వులు మేరకు జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం తహసిల్దార్ ఆంజనేయ రెడ్డి పట్టణంలో 15 ప్రాంతాలకు గాను 15 రేషన్ దుకాణాలు ఉన్నాయని లబ్ధిదారులు తమ తమ పరిధిలో ఉన్న రేషన్ దుకాణాలకు వెళ్లి ప్రతి నెల 1వ తేదీ నుండి 15వ తేదీ వరకు రేషన్ సరుకులను తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో రంగయ్య, ఖాసిం వలి పాల్గొన్నారు.

## మహానాడుకు పెద్ద సంఖ్యలో తరలివెళ్ళిన టిడిపి శ్రేణులు



అగ్ని న్యూస్,పెద్దారవీడు (మే 29): యర్రగొండపాలెం నియోజకవర్గం పెద్దారవీడు మండలం నుంచి పెద్ద సంఖ్యలో ఎంతో ఉత్సాహంగా మహానాడు కి టీడీపీ శ్రేణులు భారీగా తరలివెళ్లారు.నియోజకవర్గం నుంచి తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు నాయకత్వంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మెట్టు శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన భారీగా పసుపు శ్రేణులు తరలివెళ్లాయి. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు మాట్లాడుతూ కూడు,గుడ్డ, నీడ అనే నినాదంతో స్వర్గీయ నందమూరి తారక రామారావు ఉమ్మడి రాష్ట్రంలో పార్టీ స్థాపించిన తొమ్మిది నెలల కాలంలోనే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి తీసుకువచ్చి చరిత్ర తిరగరాశారని. ఇప్పుడు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు మహానాడు కడప గడ్డపై నిర్వహించడం ఒక చారిత్రాత్మక ఘట్టమని ఈ మహానాడు చరిత్రలో నిలిచిపోతుందని టీడీపీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, టీడీపీ జాతీయ కార్యదర్శి, మంత్రి నారా లోకేష్ లు పార్టీని సమర్థవంతంగా నడిపిస్తూ తిరుగులేని శక్తిగా పార్టీని మార్చారన్నారు. రాష్ట్రఅభివృద్ధికి చంద్రబాబు ఎంతో శ్రమిస్తున్నారని అన్నారు.హొజూన్ మాసం లో తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, ఆగష్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు, ప్రారంభించనునట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ మాజీ అధ్యక్షులు గొట్టం శ్రీనివాస్ రెడ్డి,నెల్లూరు రూరల్ టీడీపీ అబ్జర్వర్ గుమ్మా గుంగరాజు, గుండంచర్ల సర్పంచ్ ఇండ్లరామ కృష్ణారెడ్డి, మండల టీడీపీ నాయకులు గా యోగిరెడ్డి, బొచ్చు. ఆదినారాయరెడ్డి, బొచ్చు. వెంకటేశ్వరెడ్డి, పోతిరెడ్డి వీరారెడ్డి, పోలేబోయిన వెంకటరమణ, తిరుమలరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, తిరుమల్ రెడ్డి చిన్న వెంకటరెడ్డి, తిరుమలరెడ్డి శేఖర్ రెడ్డి, ఆనెకాళ్ళ శ్రీనివాసరెడ్డి, డి.చిన్న కొండారెడ్డి, వీర్ల ముసలయ్య, లక్కకుల వెంకటేశ్వర్లు, గాజులపల్లి. పెద్దయ్య, జీ.కాసేయ్య, చిన్నబోయిన. పుల్లయ్య, సత్యంరెడ్డి, టి.సుధాకరెడ్డి, మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

RK అగ్ని న్యూస్ The Power Of Truth
30 శుక్రవారం , మే 2025

# రేషన్ షాప్ లను పరిశీలించిన తహసీల్దార్ కెకె కిషోర్ కుమార్



అగ్నిన్యూస్,తర్లుపాడు(మే29): మండలంలోని అన్ని గ్రామాల్లో ఉన్న రేషన్ షాప్స ను తర్లుపాడు తహసీల్దార్ కెకె కిషోర్ కుమార్ పరిశీలించారు. వచ్చే నెల నుండి ఇంటింటికి రేషన్ ఇచ్చే వాహనాలు ప్రభుత్వం రద్దు చేయటం తో రేషన్ షాప్స వద్దనే రేషన్ ఇవ్వటం జరుగుతుందని రేషన్ డీలర్లకు తీసుకోవాల్సిన తగు సూచనలను తెలియజేసారు. లబ్ధిదారులకు ప్రతి ఒక్కరికి రేషన్ అందేల తగు సూచనలు ఇచ్చారు ఈ కార్యక్రమం లోసీనియర్ అసిస్టెంట్ లక్ష్మి రెడ్డి,వి ఆర్ ఓ శివకాశీ, వి ఆర్ ఓ షరీఫ్, జూనియర్ అసిస్టెంట్ ఆంజనేయులు, వి ఆర్ ఏ లు చెన్నయ్య, రంగయ్య పాల్గొన్నారు.

# ఇండియా టీం కి సెలెక్ట్ అయిన శ్రీశాంత్ ను సన్మానించిన ఎంపీపీ గుమ్మా పద్మజా యల్లేష్



అగ్ని న్యూస్,మార్కాపురం (మే 29): వచ్చే నెల 22 న సౌత్ ఆఫ్రికా - కెన్యాలో జరగబోతున్న రోల్ బాల్ ఛాంపియన్షిప్ వరల్డ్ కప్ - 2025 కి ఇండియా టీమ్ తరఫున సెలెక్ట్ అయిన మోటపర్తి శ్రీశాంత్ ను, కోచ్ శిల్పా వాగ్రే లను హైదరాబాద్ లోని సిఆర్పి క్యాంప్ కార్యాలయం నందు దోర్నాల ఎంపీపీ దంపతులు గుమ్మా పద్మజా యల్లేష్ లు ఘనంగా సన్మానించిన శుభాకాంక్షలు తెలిపారు. రోల్ బాల్ ఛాంపియన్షిప్ వరల్డ్ కప్ - 2025 లో మంచి ప్రదర్శన కనబర్చాలని కోరుతూ ఆల్ ది బెస్ట్ తెలియజేశారు.

# ఆనందంగా యోగా శిక్షణ





అగ్నిన్యూస్,పెద్దారవీడు(మే29): మండలంలో అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా జూన్ 21 న భారత ప్రధాని నరేంద్ర మోడీ ఆంధ్రప్రదేశ్ లో సామూహిక యోగ సాధనలో పాల్గొనటం ఎంతో ప్రాముఖ్యత సంకరించుకున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారి ఆదేశాల మేరకు పెద్దారవీడు మండలంలో ఎంపీడీఓ జాన్ సుందరం ఆధ్వర్యంలో 27. తేదీ నుండి 31 వరకు యోగ శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు.కాగా గురువారం యోగ శిక్షణ కార్యక్రమంలో ఎంపీడీఓ జాన్ సుందరం, ఎంఈఓ శ్రీనివాసులు, ఉపాధ్యాయులు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు. ఎంపీడీవో జాన్ సుందరం మాట్లాడుతూ యోగ సాధన వల్ల ఆరోగ్యంతో పాటు ఆనందం లభిస్తుందని యోగా సాధన అందరూ తప్పక ప్రతిరోజు కొనసాగించాలని కోరారు. ఎంఈఓ ప్రగడ శ్రీనివాసులు మాట్లాడుతూ యోగా సాధన చేయడం వల్ల ఆనందంగా ఉన్నదని రోజంతా ఉల్లాసంగా ఉంటుందని ప్రతి ఉపాధ్యాయుడు యోగా సాధనను నిత్యజీవితంలో ఒక భాగం చేసుకోవాలని కోరారు.గురువారం నిర్వహించిన యోగా శిక్షణకు ఉపాధ్యాయులు, సచివాలయ ఉద్యోగులు 60 మంది హాజరైనారు.ఏనుగులదిన్నె పాడు ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు సురేష్, పి ఎస్. కొత్తపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు యు.వెంకట్రావు యోగా సాధనలో శిక్షణనివ్వగా ఉపాధ్యాయులు, సచివాలయ ఉద్యోగులు శిక్షణలో పాల్గొన్నారు.

# మహానాడు సభకు భారీగా తరలి వెళ్ళిన తెలుగుదేశం పార్టీ నాయకులు



అగ్ని న్యూస్,గిద్దలూరు (మే 29):గిద్దలూరు నియోజకవర్గానికి చెందిన తెలుగు దేశం పార్టీ శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి పిలుపు మేరకు, వారి సోదరుడు, ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి ఆధ్వర్యంలో విశేష స్పందనతోకడప మహానాడు సభకు గిద్దలూరు నియోజకవర్గం నుంచి భారీగా తరలి వెళ్లారు. గిద్దలూరు నియోజకవర్గం నుంచి వచ్చిన భారీ కాన్వాయ్ ఆకర్షణీయం .50 బస్సులు 150 కార్లు, ఇతర వాహనాలతో, వందలాది కార్యకర్తల కేరింతలు, టీడీపీ నినాదాలు మార్మోగాయి.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## మహానాడు వేదికపై ఉమ్మడి ప్రకాశం జిల్లా ప్రజాప్రతినిధులు



అగ్ని న్యూస్, ఒంగోలు (మే 29): కడపలో నిర్వహించిన తెలుగుదేశం పార్టీ పండుగ మహానాడు చివరి రోజు వేదికపై ఉమ్మడి ప్రకాశం జిల్లా టీడీపీ ప్రజాప్రతినిధులు ఫోటో దిగారు. ఈ ఫోటో లో మంత్రులు గొట్టిపాటి రవికుమార్, డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి, రాష్ట్ర టూరిజం శాఖ చైర్మన్ నూకసాని బాలాజీ, రాష్ట్ర మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య,ఒంగోలు శాసనసభ్యులు, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్దన్ రావు, గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరు సాంబశివరావు, యర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్చార్జి ఎరిక్షన్ బాబు లు ఉన్నారు.

## జర్నలిస్టుల అక్రిడియేషన్ గడువు మరో మూడు నెలల పొడిగింపు

(అగ్ని ప్రతినిధి, అమరావతి)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల గడువు ముగుస్తున్న నేపథ్యంలో రాష్ట్రంలోని జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల కాలపరిమితిని మరో మూడు నెలలు పాటు జూన్ 1, 2025 నుండి ఆగష్టు 31, 2025 వరకు లేదా కొత్త కార్డులు జారీ ప్రక్రియ చేయడం గానీ ఏది ముందు జరిగితే అప్పటివరకు పొడిగింపు ఉత్తర్వులు జారీ చేసినట్లు సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు హిమాన్షు శుక్ల గురువారం ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం మే 31 నాటికి అక్రిడిటేషన్ కార్డులు పనిచేస్తున్న పాత్రికేయులకు మాత్రమే మరో మూడు నెలలు జూన్ 1, 2025 నుండి ఆగష్టు 31, 2025 వరకు ఈ పొడిగింపు సౌకర్యం వర్తిస్తుందని ఆ ప్రకటనలో సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు హిమాన్షు శుక్ల తెలియజేశారు.




ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## మానసిక వికలాంగుల స్కూలుకు ఉపాధ్యాయులు, వార్డెన్ లు ,ఆయాలు కావలెను

అగ్నిన్యూస్,గిద్దలూరు(మే29): స్థానిక గిద్దలూరు నగర పట్టణం నందు మార్కెట్ యార్డ్ దగ్గర శ్రీనివాస రైస్ మిల్లు కి ఎదురుగా, ఆది ఆంధ్ర ఎడ్యుకేషన్ సొసైటీ ద్వారా నడపబడుతున్న మానసిక వికలాంగుల ప్రత్యేక పాఠశాలలో జూన్ 1 నుంచి అడ్మిషన్ జరుగుచున్నవి. స్కూల్లో పని చేయుటకు టీచర్స్, వార్డెన్లు, ఆయమ్మలు కావలెను. సంప్రదించవలసిన నెంబర్లు 9440931182, 9491520653.

# గిద్దలూరు లో అగ్ని ప్రమాదం!




అగ్ని న్యూస్, గిద్దలూరు (మే 29): గిద్దలూరు పట్టణంలోని పొట్టి శ్రీరాములు విగ్రహం సమీపంలోని మెయిన్ బజార్లో షార్ట్ సర్క్యూట్ తో ఇంట్లో మంటలు వ్యాపించాయి. ఈ సమయంలో ఇంట్లో వాళ్ళు ఎవరు లేక పోవడంతో ప్రాణ హాని తప్పింది ఇంట్లో ఉన్న సామాన్లు మంటలకు కాలిపోయాయి. ఇంట్లో వాళ్ళు తిరుపతికి వెంకటేశ్వర స్వామి దర్శనార్థం వెళ్లారని స్థానికులు తెలియజేశారు. విషయం తెలిసిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపులోనికి తీసుకుని వచ్చారు. మంటలు చుట్టుపక్కల వ్యాపించకుండా కాపాడడంతో చుట్టుపక్కల వారు ఊపిరి పీల్చుకున్నారు.

## శాఖా గ్రంథాలయంను సందర్శించిన జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి




అగ్ని న్యూస్,మార్కాపురం (మే 29): స్థానిక శాఖా గ్రంథాలయం ను జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కాసు ఆదిలక్ష్మి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. అనంతరం గ్రంథపాలకులు జి.వి శివారెడ్డి ఆధ్వర్యంలో గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన తరగతులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులచే కథలు చెప్పించుట,పుస్తకములు చదివించుట,చిత్రలేఖనము,చదరంగం నేర్పించుట,వివిధ రకాల ఆటలు ఆడించుట జరిగినది. ఈ కార్యక్రమమునకు హ్యాండ్ రైటింగ్ ట్రైనర్ సి. హెచ్. తిరుపాలయ్య హాజరై విద్యార్థినీ విద్యార్థులకు జూన్ 4న చేతివ్రాత యందు పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు వేసవి సెలవులను వృథా చేయకుండా ప్రతిరోజు గ్రంథాలయంను ఉపయోగించు కోవాలని గ్రంథపాలకులు జి.వి.శివారెడ్డి తెలిపారు.






# ఈసారి కడప క్లీన్ స్వీప్

- మహానాడు సూపర్ హిట్
- మీ రుణం తీర్చుకుంట
- సీఎం చంద్రబాబు

(అగ్ని ప్రతినిధి,కడప )

మహానాడు గ్రాండ్ సక్సెస్ అయ్యిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. కడప టీడీపీ మహానాడు బహిరంగ సభలో సీఎం ప్రసంగించారు. ఈ సందర్భంగా జై తెలుగుదేశం అని కార్యకర్తలతో నినాదాలు చేయించారు ముఖ్యమంత్రి. రాయలసీమ గర్జన రాష్ట్రం అంతా మారు మ్రోగాలన్నారు. జన సంద్రంగా కడప నిండి పోయిందని చెప్పారు. ఎన్నో సార్లు కడపకు వచ్చానని,ఇంత పెద్ద సంఖ్యలో ప్రజలు టీడీపీ మహానాడుకు రావడంచూసి కొండంత ధైర్యం వచ్చిందన్నారు. కడపలో మహానాడు పెడితే చాలా మంది అనుమానించారని సీఎం తెలిపారు.

## పదికి పది గెలుస్తాం

కానీ కడప టీడీపీ అడ్డా అని నిరూపించేందుకే మహానాడు ఇక్కడ పెట్టామన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక మొదటి మహానాడు దేవుని గడపలో జరిగిందని.. రెస్పాన్స్ అదిరిందన్నారు. మహానాడు సూపర్ హిట్ అయ్యిందని అన్నారు కడప రాజకీయం మారబోతోందని,కడప గడపలో మార్పు కనిపిస్తుందని గత ఎన్నికల ప్రచారంలో చెప్పానని అన్నారు అహంకారంతో విర్ర వీగే వారికి ఎన్నికల్లో కడప జిల్లా ప్రజలు అద్భుతమైన తీర్పును ఇచ్చారని కొనియాడారు. ఈ ఎన్నికల్లో కడపతో పాటు రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో అద్భుతమైన విజయం సాధించామన్నారు. ఉమ్మడి కడపలో పదికి ఏడు స్థానాలు గెలిచామని చెప్పుకొచ్చారు. ఇప్పటి నుంచి కష్ట పడితే 2029 ఎన్నికల్లో పదికి పదికి స్థానాలు గెలుచుకుంటామని ముఖ్యమంత్రి ధీమా వ్యక్తం చేశారు. ఈ ఎన్నికల్లో రాయలసీమ ప్రజలు అద్భుతమైన తీర్పు ఇచ్చారని, 52 సీట్లకు 45 సీట్లతో కూటమిని గెలిపించారన్నారు. వైసీపీకి రాయలసీమలో ఏడు సీట్లు వస్తే టీడీపీ కూటమికి ఒక్క ఉమ్మడి కడప జిల్లాలోనే ఏడు సీట్లతో గెలిపించారన్నారు. ఈ తీర్పును మనం అర్థం చేసుకున్నామని.. కానీ ఓడిపోయిన పార్టీ ఇంకా అర్థం చేసుకోలేదని మండి పడ్డారు. టీడీపీ అధికారం కోసం పుట్టిన పార్టీ కాదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

## అలాంటి వారు ఉండటం పార్టీకి అదృష్టం

అవమానాలు, అక్రమ కేసులు, నిర్బంధాలు అన్నింటినీ ఎదుర్కొన్నారని, ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందంటే అది కార్యకర్తలు, నేతలు త్యాగాలే అని తెలిపారు. మెజార్టీలు అత్యధికంగా వచ్చాయన్నారు. ఏడాది క్రితం రాష్ట్రం విధ్వంస పాలనతో 30 ఏళ్లు వెనక్కు వెళ్లిందని విమర్శించారు. 'కష్టాలు, సవాళ్లను చూసి నేను భయ పడలేదు. నేను క్లైమోర్ మైన్‌లకు భయ పడలేదు. వీటికి భయ పడతానా' అని ప్రశ్నించారు చంద్రబాబు. సైకిళ్లు వేసుకుని కడప మహానాడుకు వచ్చారంటూ.. కోడూరు నుంచి సైకిల్ వేసుకుని వచ్చిన వ్యక్తిని సభా వేదికపై సీఎం చూపించారు. ఇటువంటి కార్యకర్తలు ఏ పార్టీకైనా ఉంటారా అని ప్రశ్నించారు. ఇటువంటి కార్యకర్తలు ఉండటం పార్టీకి అదృష్టం అని అన్నారు.

## భూ సమస్య లేకుండా చేస్తా

అన్న క్యాంటీన్లు తెరవడం, రోడ్లు బాగుచేయడం, పెన్షన్లు 4 వేలు చేయడం, దేవాలయాల్లో అన్నదానం ప్రారంభం విషయాన్ని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గుర్తు చేశారు. కేంద్ర పథకాలు నిధులు డైవర్ట్ చేశారని మండి పడ్డారు. తానం వెంటనే పథకాలను పునరుద్ధరించానని తెలిపారు. తెలుగుదేశం అంటేనే బీసీల పార్టీ అని, బీసీల కోసం బడ్జెట్‌లో రూ.47 వేల కోట్లు పెట్టామని చెప్పారు. పలు బీసీ వర్గాలకు ఇచ్చిన పథకాలను సీఎం గుర్తు చేశారు. సూర్యఘర్ పథకం కింద ఎస్సీ, ఎస్టీలకు ఫ్రీగా సోలార్ విద్యుత్ ఇస్తామన్నారు. రైతులకు వ్యవసాయ పంపు సెట్లు వద్ద సోలార్ విద్యుత్ పెట్టుకోవాలని సీఎం చెప్పారు. ఉద్యోగులను గత ప్రభుత్వం అవమానాలకు గురి చేసిందని, కానీ ఇప్పుడు ఒకటవ తేదీన జీతాలు ఇస్తున్నామని తెలిపారు. వారికి ఇప్పటికే రూ.7 వేల 500 కోట్లు బకాయిలు ఇచ్చామన్నారు. కూటమి రాగానే ల్యాండ్ టైట్లింగ్ చట్టం రద్దు చేశామని తెలిపారు. రాబోయే మహానాడుకు భూ సమస్యలు లేకుండా చేస్తానంటూ ఈ సందర్భంగా సీఎం హామీ ఇచ్చారు.

## ఇక్కడ ఉంది సీబీఎన్.. గుర్తు పెట్టుకోండి

దేశానికి టెర్రరిస్టుల వలన చాలా నష్టం జరుగుతోందని అన్నారు. మన దేశంలో, రాష్ట్రంలో ఆర్థిక ఉగ్రవాదులు వలన నష్టం కలుగుతోందని అన్నారు. నాసిరకం మద్యం వలన ఆరోగ్య సమస్యలు తలెత్తాయని అన్నారు. గంజాయి వలన అనేక మంది భవిష్యత్ నాశనం అయిందని అన్నారు. అడవులను ఆక్రమించుకొని ఎస్టేట్‌లు కడతారని ఫైర్ అయ్యారు 'ఆర్థిక ఉగ్రవాదులు గుండెల్లో రైళ్లు పరిగెట్టిస్తా. డ్రగ్స్ అమ్మే వారికి అదే చివరి రోజు అవుతుంది. ఇక్కడ ఉంది సీబీఎన్ అని గుర్తు పెట్టుకోండి' అంటూ సీఎం చంద్రబాబు హెచ్చరించారు.

## ఆర్టీసీ డిపో ను తనిఖీ చేసిన రీజనల్ మేనేజర్



- కార్గో సేవల గురించి విచారణ

అగ్ని న్యూస్,పొదిలి (మే 29): ఆర్టీసీ రీజనల్ మేనేజర్ సత్యనారాయణ గురువారం పొదిలి ఆర్టీసీ డిపో ను ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆయన గ్యారేజి మెకానిక్ లతో మాట్లాడి రాత్రి వేళ ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. సామాగ్రి సక్రమంగా ఉన్నాయా లేదా అని విచారించి,పలు సూచనలు, సలహాలు అందించారు. కార్గో సేవల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఆర్. యం. వెంట సూపరింటెండెంట్ ఫణి కుమార్, డిపో మేనేజర్ శంకర్ రావు ఉన్నారు.

## మహానాడు విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి అభినందనలు



- నియోజకవర్గ ఇన్చార్జి ఎరిక్షన్ బాబు

అగ్ని న్యూస్, యర్రగొండపాలెం (మే 29) : కడపలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన మహానాడు విజయవంతం చేసిన ప్రతి కార్యకర్తకు, నాయకుడికి ఎర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు అభినందనలుతెలిపారు. గురువారం సాయంత్రం ఆయన ఈ మేరకు పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఎర్రగొండపాలెం నియోజకవర్గంలోని అన్ని మండలాల నుండి పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు మహానాడు రావడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు.

... Enter to Learn - Leave to Serve ...

# ఆంధ్రకేసరి విద్యాకేంద్రం

## జూనియర్, డిగ్రీ & పి.జీ. కళాశాల

(విద్యాభారతి అఖిల భారతీయ శిక్షా సంస్థాన్, న్యూఢిల్లీకి అనుబంధము)

ఆర్.టి.సి. బస్టాండ్ దగ్గర, అంజయ్య రోడ్, **ఒంగోలు.** www.akvk.in

ఫోన్ : 08592-233077, 221349, సెల్: 83310 41187, 88, 89




## PRIVATE COLLEGE

**ఇంటర్మీడియట్ కోర్సులు**
M.P.C, Bi.P.C, M.E.C, C.E.C, H.E.C, M.L.T

**డిగ్రీ కోర్సులు**
B.Sc, B.Com, B.C.A, B.A

**పి.జి. కోర్సులు**
M.Sc, M.Com

ANU Distance Education

HOSTEL Facility Available

BUS Facility Available

### ఎగ్జిక్యూటివ్ కమిటి

అధ్యక్షులు : శ్రీ మండవ నాగేశ్వర రావు
ఉపాధ్యక్షులు : డా.లక్కిరెడ్డి సునీల్ కుమార్ రెడ్డి
కార్యదర్శి : శ్రీ పల్లాపు చెంచురామయ్య
సహకార్యదర్శి : డా. అబ్బరాజు అమృతవల్లీ దేవి
కోశాధికారి : శ్రీ కొందూరు రాజేష్
సభ్యులు : శ్రీ తడికమళ్ళ హరిప్రసాదరావు
శ్రీ మక్కపాటి వెంకటేశ్వరరావు
శ్రీ కాలే మస్తాన్ రావు
శ్రీ శింగోతు ఏడుకొండలు

### జనరల్ బాడీ మెంబర్లు

శ్రీ కొల్లా దశపతిరావు
శ్రీ బాలు సుబ్బారావు
శ్రీ ముప్పూరి చంద్రశేఖర్
డా. చిన్ని హిమబిందు
డా. సూర పెంచల రెడ్డి
శ్రీ కోలగట్ల వెంకటేశ్వర రెడ్డి
శ్రీ కాళంరాజు రామకృష్ణ
శ్రీ వెన్నెల శ్రీనివాసరావు
శ్రీ వరదా ఓబులేసు
శ్రీ నల్లమల్లి కోటిసూర్యనారాయణ
శ్రీ అల్లమనేని నాగేశ్వరరావు
శ్రీ నారిపెద్ది గోపాలరావు
శ్రీ గుడిపూడి సుబ్బారావు
శ్రీ బత్తిన మహేష్
డా. కొమ్మి నరసింగరావు
శ్రీ చిలమకూరి వేంకట రామకృష్ణారావు
డా. గాలి లక్ష్మీసుధారాణి
శ్రీ పరుచూరి వెంకట రంగనాథం
శ్రీ చక్కా తిరువాయు కుమార్
శ్రీ పాబోలు ఈశ్వరయ్య
శ్రీ శిఖాకొల్లి సాంబశివరావు
శ్రీ రావినూతల రామప్రసాద్ (కళాశాల ఆడిటర్)

| President : | Secretary & Correspondent : | Treasurer : |
|---|---|---|
| Sri Mandava Nageswara Rao | Sri Pallapu Chenchu Ramaiah | Sri Condoor Rajesh |
| Vice President : | Joint Secretary : | Principal : |
| Dr. L. Suneel Kumar Reddy | Dr. Abbaraju Amrutha Valli Devi | Sri K. Venkateswara Reddy |

Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)